01ATP26F_01ATP26F.qxd 26-11-2024 PM 11:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు : 04

కార్మికులకు, రైతులకు ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కలెక్టరేట్ మహాధర్నాలో కార్మిక, రైతు నేతలు

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, రైతు నేతలు

అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

కార్మిక చట్టాలను కొనసాగించాలని, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక, రైతు సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం అనంతపురం లలిత కళాపరిషత్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్‌కోడ్లను తీసుకొచ్చిందన్నారు. కార్పొరేటర్లకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు. కనీస వేతనాలు 26వేలు పెంచుతామని కేంద్రం ప్రకటించినా అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. రైతుల నల్లచట్టాలను రద్దు చేయాలని 13 నెలలపాటు దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమం నిర్వహించి 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసిన ఒక్క రైతుకు కూడా పారితోషికంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వలన ప్రతి ఏడాది రైతులు 3 లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు. రైతులకు పంట రుణాలు రద్దుచ ఏయని కేంద్ర ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో కార్పొరేట్ కంపెనీలకు 19 లక్షల కోట్లు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార ఇమకులు అయిన ఆటో, హమాలీ, వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అవుట్సోరింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్‌చేశారు. ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యావసర ధరలు మాత్రం ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నాయన్నారు. రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర ఇశ చంద్రశేఖర్‌రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లాప్రధాన కార్యదర్శి సురేష్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార ఇమక, రైతు వ్యతిరేక విధానలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వంతపాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఎఐకెకెఎంఎస్ జిల్లాకార్యదర్శి నాగముత్యాలు, చేతివృత్తుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య, వ్య.కా. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్ధయర్శి సంతోష్, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్ధయర్శి పద్మావతి, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వైఎల్ రామాంజినేయులు, ఎఐటియుసి జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కృష్ణుడు,జిల్లా కార్యదర్శిలు చిరంజీవి, రాజు, ఉపాధ్యక్షులు నాగవేణి, శ్రీనివాసులు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కౌలు రైతు సంఘం నాయకులు రామాంజి, మల్లయ్య, నాగేంద్రబాబు వేణుగోపాల్, శివ, కృష్ణ, ఎర్రప్ప ప్రసాద్ హాసేన్ వెంకటేష్, భార్గవి, లక్ష్మి, కృష్ణానాయక్, నాగేంద్రసాయి తిమ్మప్ప, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

రెండేళ్లలో 114 చెరువులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా

- మహిళా కళాశాల డైట్ కళాశాల ,100 పరుపుల ఆసుపత్రి కోసం సీఎంతో చర్చలు

కళ్యాణదుర్గం, నవంబర్ 26 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంత అభివృద్ధికి కంకణబద్ధుడనై ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రజా వేదికలో రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించిన అంశాలపై వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీటీపీ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో రెండున్నర సంవత్సరాల కాలంలో కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే కార్యక్రమం పూర్తి చేస్తామని ప్రధాన అంశంగా ఇచ్చిన హామీని ఇప్పటికే ఆరు మాసాలు గడిచిపోయిన మిగిలిన రెండేళ్ల కాలములో తప్పనిసరిగా పూర్తి చేసి ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తామని తెలిపారు. కళ్యాణదుర్గం వెనుకబాటుతనాన్ని, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించామని ప్రధానంగా కళ్యాణదుర్గంలో మహిళలు ఉన్నత విద్యాభ్యాసం కోసం డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మహిళలను ఇతర ప్రాంతాలకు పంపి చదివించేటువంటి పరిస్థితి లేనందున స్థానికంగా కళాశాల ఏర్పాటు అత్యవసరంగా ఉన్న విషయాన్ని వివరించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో డైట్ కళాశాల ఉండేదని జిల్లాలో విడిపోవడం వల్ల అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయవలసిన డైట్ కళాశాలను కళ్యాణదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా కళ్యాణ్ దుర్గం ప్రాంతంలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రాణాపాయ వ్యాధులు సంబంధించిన సందర్భంలో హైదరాబాద్, బెంగళూరు నగరాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉందని, అందుకే కళ్యాణదుర్గంలో ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్దవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇదిలా ఉండగా కళ్యాణదుర్గం ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నందున గ్రామీణ ప్రాంతాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదని రహదారులను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను చర్చించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కంబదూరు పేరూరు గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న రోడ్డును రూ.23 కోట్ల వ్యయంతో రెండు వరుసల నుండి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు తెలిపారు. అన్ని మండలాల పరిధిలో గ్రామీణ రోగాలను కూడా పునర్ నిర్మించుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహణపై వైకాపా విమర్శలపై మండిపాటు:డిసెంబర్ 1314 తేదీలలో ప్రజా వేదికలో నిర్వహించ తలపెట్టిన భారీ జాబ్ మేళా నిర్మాణపై ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలపై ఎమ్మెల్యే సురేంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో యువతను పట్టించుకోలేదని అన్నారు. ఎన్ని కంపెనీలు వస్తాయన్నది ప్రశ్న కాదని

ప్రజా వేదికలో విలేకరులతో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం 20వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నామని ప్రతిపక్షాల విమర్శలకు తాము స్పందించాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. వైకాపాకు భవిష్యత్తు లేదనిఅభివృద్ధిని కోరుకునే వారందరూ తమ పార్టీలోకి రావాలని ఆహ్వానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిందని రానున్న రోజుల్లో ఆ పార్టీకి భవిష్యత్తు లేదని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మరో పదేళ్ల దాకా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధిని చేస్తారని నమ్ముతున్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండడం కన్నా , తమ పార్టీలోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని, రాజకీయాలకు అతీతంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంను అభివృద్ధి చేయడంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదులో అలసత్వం వద్దు:కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వెనుకబాటు తనం ఉన్నా, తెలుగుదేశం పార్టీ పైన అమితమైన ప్రేమ ఉందని, తనపై ఎంతో నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన ప్రజల ప్రేమానురాగాలను మరిచిపోలేనని ఎమ్మెల్యే సురేంద్రబాబు స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న కళ్యాణదుర్గం ప్రస్తుతం మూడవ స్థానంలో ఉందని తెలిపారు. టిడిపి పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు సభ్యత్వ నమోదులో అలసత్వం వద్దని హితవు పలికారు. సభ్యత్వ నమోదు వల్ల రూ5 లక్షల ప్రమాద బీమాతో పాటు రూ.10ల మట్టి ఖర్చులకు పథకం వర్తిస్తుందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. సభ్యత్వ నమోదులో మరింత ఉత్సాహంగా పనిచేసే రాష్ట్రంలో తొలి స్థానం దక్కేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, కంబదూరు లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, గోళ్ల రమేష్ కొల్లాపూరప్ప, కంబదూరు తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఆదాయ వనరులు పెంచడంపై దృష్టి సారించండి

- వాణిజ్య పన్నుల శాఖపై సమీక్షలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ - రాజ్యంగ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులతో ప్రమాణం చేయించిన మంత్రి

ఉద్యోగులతో ప్రమాణం చేయిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్రానికి ఆదాయ వనరులను పెంచడంపై దృష్టి సారించాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభా వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో రెండు రోజులపాటు జరుగుతున్న వాణిజ్య పన్నులశాఖ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీఎస్టీ ఎగవేతలని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటే కలిగే లాభాలను వ్యాపారులకు వివరించాలన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వమనే విషయాన్ని వ్యాపారులకు అర్థమయ్యేలా వ్యవహరించాలని సూచించారు. అవినీతి రహితంగా వాణిజ్య పన్నుల శాఖను తీర్చిదిద్దాలని ఆదేశించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటంవద్ద జ్యోతి ప్రజ్వళన చేసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో రాజ్యాంగ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నులశాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథమని భారతదేశంలో మన పుట్టామంటే ఎన్నో జన్మల పుణ్యఫలం, మన తల్లిదండ్రులు చేసిన పుణ్యంతో మనం జన్మించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలు పర్యటించానని భారతదేశంలో 23 రాష్ట్రాఉ పర్యటించానని ఐదు నుండి 7 దేశాలను పర్యటించానని వేరే దేశాలతో పర్యటించినప్పుడు మనం గమనిస్తే వివిధ రకాల ఆంక్షలు వుంటాయని, అది మన భారతదేశంలో మనం ఎంత స్వేచ్ఛతో, ఆనందంగా వున్నామని తెలుస్తుందన్నారు. కొన్ని దేశాల్లో భూములు కొనుగోలు చేసేందుకు వీలుకాదని, ప్రభుత్వం వారి నివాస గృహాలను ఏర్పాటు చేసి ఇస్తారని దానిలో వుండాల్సిన పరిస్థితులు వుంటాయన్నారు. మరొక దేశంలో అక్కడి ధర్మాన్ని పాటించాలని, మరొక దేశంలో కొన్ని సంవత్సరాలు ఆర్మీలో పని చేసే విధంగా వుంటుందన్నారు. కొన్ని దేశాల్లో నేరాలు జరిగితే శిక్షలు కూడా వుండవని ఇలా ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క నియమ నిబంధనలకు లోబడి బతికే విధంగా వుంటామన్నారు. అదే ఏదైనా దేశంలో సర్వతో ముఖాభివృద్ధి హక్కుల స్వేచ్ఛగా అనందంగా వుండ కలిగేది మన భారతదేశం అన్నారు. దానికి కారణంనమన భారతరాజ్యంగమన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ పాటించే విధంగా వుండాలని అలా పాటించనప్పుడు ప్రజలకు ప్రయోజనం లాభం అభివృద్ధి కలగదని తెలిపారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవం ఏర్పాటు చేసిందని దీనిలో మొట్టమొదటి సారిగా ప్రతి కార్యాలయంలో ప్రతి కలెక్టర్ నిర్వహించే విధంగా ముఖ్యమంత్రి ఆదేశించాలని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. భారతదేశంలో పౌరసత్వం కలిగిన వారికి మన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాల్లో వర్తిస్తాయని రాశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ఒక పవిత్రమైన గ్రంథమన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. డిఆర్ఒ ఏ.మలోల మాట్లాడుతూ భారతదేశం లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితమని, స్వాతంత్ర్యం వచ్చిన మనం మనలను పాలించుకోవడానికి అవకాశం వచ్చిందన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరికి న్యాయ, స్వేచ్ఛ, సమానత్వం హక్కులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తయారు చేసినది భారత రాజ్యాంగ పీఠిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఏ.మలోల, డిపిఎం ఆనంద్, కలెక్టర్ కార్యాలయం ఏఒ అలెగ్జాండర్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో 10 వేల ఇళ్ల నిర్మాణాల్ని పూర్తి చేస్తున్నాం

ప్రజా సమస్యలను వింటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో 10 వేల ఇళ్ల నిర్మాణాల్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి- మీ ఎ మ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రెండవ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్‌లలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సచివాలయ సిబ్బందిలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను డివిజన్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెలి ంచినా, ఆరేళ్లుగా అతీగతి లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా లబ్దిదారులకు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొర్టేర్ గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కోఆప్షన్ మెంబర్ మున్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ శీనా, సిరిశాల రాంబాబు, ఈడిగ నాగభూషణం, సుంకన్న, పవన్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తితో అదనపు ఆదాయం కల్పించండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త

సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనపు ఆదాయం పొందే అవకాశం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉచిత విద్యుత్తు కోసం ఉద్దేశించినటువంటి రూఫ్ టాప్ సోలర్ స్కీమ్, పిఎమ్ సూర్య ఘర్ ముఫ్త్ బిజ్‌లీ యోజన అమలపై డీఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ప్రతినిధి ఎస్‌సిఈ సురేంద్రబాబు, సంప్రదాయేతర ఇంధన వనరుల అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించారని, ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిధిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కార్యక్రమం చేపట్టాలని అధికారులు ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి సోలార్ గ్రామాలను ఎంపిక చేయాలని తెలిపారు. జిల్లాలో కొన్ని గ్రామాలను సోలార్ విలేజస్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకొని, ఈ గ్రామాల్లో 100 శాతం ఇళ్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తామన్నారు. సోలార్ గ్రామాలకు కేంద్రం రూ. 1 కోటి సాయం కింద ఇవ్వనుందని, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనంగా ఆదాయం పొందే అవకాశం లభిస్తుందన్నారు. సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా పొందడమే కాకుండా....తాను వినియోగించుకోగా మిగలిన విద్యుత్ తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి హరికిరణ్, డిఆర్డిఏ పిడి నరసయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పరిటాల శ్రీరామ్

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పరిటాల శ్రీరామ్ తదితరులు

అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మంగళవారం ఢిల్లీలో కలిశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి కింజరపు రామమోహన్‌నాయుడును, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిను కలిశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిశారు. ఈ సందర్భంగా కేంత్ర మంత్రికి జిల్లా సమస్యలను శ్రీరామ్ తెలియజేశారు.

4

లక్ష సీకెడి ఎగుమతులు సాధించిన కియా ఇండియా
ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే జె.సి ప్రత్యేక దృష్టి
మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యం..!
4

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి. ప్రభుత్వ విప్ కాలవ
రాజ్యాంగ ఫలాలను అందరికీ చేరువ చేద్దాం - అహుడా చైర్మన్ టి సి వరుణ్

పదేళ్ళ సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ డిపిని మరోచోటకు మారుస్తున్న దృశ్యం

మడకశిర టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

పది సంవత్సరాల నాటి ప్రజల సమస్యల కలను ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీర్చారు. మడకశిర పట్టణం ప్రభుత్వాసుపత్రి సమీపంలో నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ డిపి ను మార్చాలని ప్రజలు గత ప్రభుత్వం లో ప్రజా ప్రతినిధులకు,అధికారుల చుట్టు ఎన్నిసార్లు విన్నవించుకున్న విద్యుత్తు డిపి ను మార్చలేకపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యుత్తు డిపి ను మార్చుతామని హామీ ఇచ్చారని పది సంవత్సరాల కల ఈరోజు నెరవేరిందని పట్టణ ప్రజలు తెలిపారు, నియోజకవర్గంలో ఎంతోమంది వాహనాలు . ద్విచక్ర వాహన దారులు విద్యుత్ డిపి ను ఢీకొని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ చొరవతో నడిరోడ్డులో ఉన్న విద్యుత్ డిపి ను రోడ్డు పక్కన ఉన్న కాళి స్థలంలో విద్యుత్ డిపి ను అమర్చారు .కూటమి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విద్యుత్ డిపి ను రోడ్డు పక్కకు మార్చి ప్రజల ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ,

రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు

రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న చైర్మన్ బలరామిరెడ్డి

హిందూపురం టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు వచ్చాయని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు డి ఈ రమేష్, దేశాయి మురళి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణం లోని అంబేద్కర్ భవన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు

హిందూపురం నవంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు శివ, అసిఫుల్లా, షాజియాబాను, సీఎన్వీ నాగరాజు, మహేష్, మండల కన్వీనర్ రాము, మనోజ్, ఫారుక్, దాదు, అయూబ్, నరసింహులు, తిప్పేరుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి భారత రాజ్యాంగ పీఠికను పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగసభ పీఠిక ఆమోదించగా 26 జనవరి 1950లో అమలులోకి వచ్చిందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్యం మనదని, దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనదని రాజ్యాంగాన్ని ఆమోదించిన 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శివప్ప, నాగేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, ఏపిఎం నాగలక్ష్మి, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేరూరులో ఘనంగా పెద్దమ్మ జాతర

రామగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామంలో పెద్దమ్మతల్లి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ అమ్మవారి భక్తులు ఇంటింటి నుంచి జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జ్యోతులు, బోనాలతో ఉర్రాలతో ఊరేగింపుగా వచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు.

ప్రత్యేక అలంకరణలో పెద్దమ్మ తల్లి ←

రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు,,

ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

డ్రిప్లర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తుంటారని వ్యవసాయ అభివృద్ధి కోసం అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందని ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు, మంగళవారం యాదవ కళ్యాణ మండపం ఆవరణంలో రైతులకు స్కిన్లర్లను ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా డ్రిప్పులను అందజేశారు, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: గత వైసిపి ప్రభుత్వంలో జగన్ ఏనాడు రైతుల సంక్షేమం గురించి రైతుల బాగోగల గురించి ఆలోచించిన దాఖలాలు లేవన్నారు, రైతుల ద్రోహిగా జగన్ మిగిలిపోయాడని ఆరోపించారు,చంద్రబాబు సీఎం గా అయిన వెంటనే రైతు సంక్షేమాల కోసం ఐదు ఎకరాల భూమి ఉన్న రైతుకు 90 సబ్సిడీ 10 ఎకరాలు భూమి ఉన్న రైతులకు 70 సబ్సిడీతో ఒక్క మడకశిర నియోజక వర్గంలోని ఐదు వేల మంది రైతులకు వందల ఎకరాలకు సబ్సిడీతో డ్రిప్, స్పిన్కులర్లను అందజేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్ లు నరసింహారాజు, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ,బలరాం,మేఘన రమేష్, ఉమాశంకర్,శ్రీనివాసులు,హనుమంతు,సీనప్ప,మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, సర్పంచ్ నాగరాజు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, ఐదు మండలాల అధికారులు 5 మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు,

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న జడ్పిటిసి

అగళి, నవంబర్ 26 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా అగళి ఆదర్శ పాఠశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఉమేష్ హాజరై ప్రసంగించారు. ఈరోజు మనం అంబేద్కర్ రించిన రాజ్యాంగాన్ని అనుసరించే పాలన సాగిస్తున్నామని, శాసనశాఖ, కార్యవర్గ శాఖ, న్యాయశాఖ ఇలా రాజ్యాంగ నిర్మాత విభజించి మన అతిపెద్ద ప్రజాస్వామ్యానికి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని ఇచ్చారని, ఆ రాజ్యాంగాన్ని అనుసరించి పాలకులు పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అగళి తహశీల్దారు కార్యాలయంలో కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహజంచారు. అంబేద్కర్ చిత్రపటానికి జడ్పిటిసి ఉమేష్, తహశీల్దారు సుబ్బారావు, ఎంపిడిఓ యాదవేంద్ర, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది, విఆర్ఓలు, సీనియర్ సహాయకులు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి

ఉపాధి హామీ గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామి పథకం పనుల గుర్తింపు గ్రామసభలను వి.అగ్రహారం, వలస గ్రామ పంచాయతీల కార్యాలయం వద్ద మంగళవారం ఉపాధి హామీ ఏపిఒ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయ, సర్పంచులు జితేంద్ర, రామన్న, గ్రామ కార్యదర్శులు మహేష్, వీరకరియప్ప, వి.అగ్రహారం ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, వలస ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు, తదితరులు పాల్గొన్నారు. ఏపిఒ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయలు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పనులు పూర్తి అయిన కూలీల ఇంటోన చదువుతున్న యువతీ యువకులు వుంటే ఉన్నతి కార్యక్రమం ద్వారా డేస్ స్కాలర్‌షిప్ అందచేసి నైపుణ్యత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామసభలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త

అమరాపురం ఆదర్శ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ ఓబుళపతి అధ్యక్షతన 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చేత రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేపట్టారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ మేకింగ్, క్విజ్ పోటీలు, సోషల్ నమూనాల వంటి కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సల్మా, సత్యం, వేణుగోపాల్, సంజన్నలు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుళపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బావి భారత సమాజానికి విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి శాంతియుత జీవనాన్ని కొనసాగిస్తూ నవ సమాజ నిర్మాణాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తు మీ చేతుల్లో వుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్‌మీట్

గుత్తి, నవంబర్ 26 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియా తెలిపారు. సమావేశానికి సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు హాజరు కావాలని వారు కోరారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 ప్రభాతవార్త

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ రత్న

భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ రత్న ఘనంగా నివాళులర్పించారు. భారత దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహాను భావులు ఎంతగానో కృషి చేశారని జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ పాలనకు అంకితమై నేడు 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలను జరుపుకోవడం గర్వకారణ మన్నారు. భారతదేశంలో ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే అది భారత రాజ్యాంగం గొప్పతనమేనన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను ఎస్పీ వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగమే మన స్ఫూర్తి అని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత , సూపరెంటెండెంట్ సరస్వతి , ఎస్బి సిఐ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐలు మహేష్, వలి, రవికుమార్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి తెప్పోత్సవం

బుక్కపట్నం నవంబర్ 26 ప్రభాతవార్త

తెప్పోత్సవ సేవలో మాజీ మంత్రి పల్లె

బుక్కపట్నం మండల కేంద్రంలోని పురాతన చరిత్ర కలిగిన లక్ష్మీనారాయణ స్వామి ఆలయం తరపున చెరువు నిండిన తరువాత ఆనవాయితీగా కొనసాగించే తెప్పోత్సవం మంగళవారం ఏకాదశి సందర్భంగా రుత్విక్కులు హరి స్వామి గురు స్వామి కట్ట సమీపంలో శ్రీ రమా సమేత శ్రీ అన్నవర వీర వెంకట శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి అన్నదానం నిర్వహించడం జరిగింది. సాయం సంధ్యా సమయంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలను చెరువులో తెప్పోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరై స్వామివారి ఉత్సవవిగ్రహాలను తమ చేతుల మీదుగా తెప్పోత్సవ విహారానికి తీసుకురావడం జరిగింది రిత్విక్కుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు చెరువు కట్టను చేరుకుని ఈ వేడుకను తిలకించడం జరిగింది.

ఆహుడా చైర్మన్ కు అభినందనల వెల్లువ .

పుట్టపర్తి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

అభినందనలు తెలుపుతున్న తోట్ల గంగాధర్

సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆహుడా చైర్మన్ టి సి వరుణ్ ను అతని కార్యాలయంలో మంగళవారం కలిశారు. పుట్టపర్తి సాయి ఆరామం గంగాధర్, జనసేన నాయకుడు పూల శివప్రసాద్, తో పాటు పలువురు టిడిపి జనసేన, నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిసి వరు ణ్ ను ఆహుడా చైర్మన్ పదవి వరించడం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

బుక్కపట్నం నవంబర్ 26 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాజ్యాంగం 75 వసంతాన్ని పురస్కరించుకొని స్టేషన్, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయం అందరికీ అందాలనేదే రాజ్యాంగ లక్ష్య మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షురాలు సాకే యశోద, మండల కన్వీనర్ మల్లీ రెడ్డి, నాయకులు గంగాధర్, మాజీ ఎంపీపీ బాలు, కళ్యాణ్, జయరాం, శ్రీరాములు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

బత్తలపల్లి, నవంబర్ 26 ప్రభాతవా ర్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు ఆధ్వర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు భారత రాజ్యాంగం గురించి క్విజ్ పోటీలు నిర్వహించి పోటీల్లో విజేతలైన వారికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గంగిరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్ రాజు కుళ్లాయప్ప, పాఠశాల వైస్ కమిటీ చైర్మన్ సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్కు ఘన నివాళి

బత్తలపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బత్తలపల్లి ళీ. ది. కాలనీ లోని, రాజ్యాంగ నిర్మాత తీ.ళి. అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించడమైనది. ఈసందర్భంగా గిదీశి, ళీది నాయకుడు జు. చంద్రశేఖర్ మాట్లాడుతూ... దేశంలో.. కులాలు, మతాలు, జాతుల మధ్య విభేదాలు లేకుండా ముందుకు సాగుతున్నామంటే, దానికి కారణం మన భారత దేశ ర్నాజ్యగమే మూలధారమని , అటువంటి మహోత్తరమైన రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజుని గుర్తుచేసుకుంటూ, జరుపుకొనేదే రాజ్యాంగ దినోత్సవము.కార్యక్రమంలో నాయకులు..గడ్డం కాశప్ప, బీదాల నారాయణస్వామి, బాల ఆంజనేయులు పాల్గొనడమైనది

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

గాండ్లపెంట నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు తాసిల్దార్ మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామంటే దేశ నాయకుల కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు అయితే ఈరోజు దేశంలో స్వేచ్ఛగా బడుగు బలహీన వర్గాలు బతుకుతున్నాయంటే రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛ అని ఆయన పేర్కొన్నారు అయితే కార్యక్రమంలో వీఆర్వోలు తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో జి క్రిష్టప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం నుంచి ఘన నివాళులర్పించారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నీలకంఠారెడ్డి ఆధ్వర్యంలో ,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో డిఎస్డబ్ల్యువో ఐ శివ రంగ ప్రసాద్ ఆధ్వర్యంలో, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలో ఎంపీడీవో తదితర కార్యాలయాల్లో భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీఈవో జి. క్రిష్టప్ప మాట్లాడుతూ భారత దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు ఎంతగానో కృషి చేశారని జిల్లా డిఇఓ క్రిష్టప్ప పేర్కొన్నారు. 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణ మన్నారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగమే మన స్ఫూర్తి అని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ. కార్యాల సిబ్బంది, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది సాంఘిక సంక్షేమ , బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో స్థానికగ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో, రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంథాలయ పాఠకుల చేత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ రూపంలో చదివించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సారథ్యంలో డ్రాఫ్టింగ్ కమిటీ దాదాపు మూడేళ్లపాటు అవిశ్రాంతంగా శ్రమించి రాజ్యాంగాన్ని రూపొందించి 1949 నవంబర్ 26వ తేదిన అంబేద్కర్ రాజ్యాంగ తుది ప్రతిని రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడైన రాజేంద్ర ప్రసాద్‌కి అందజేసారన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, చెన్నారెడ్డి, ఆనంద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

- రామగిరి సిఐ శ్రీధర్, ఎస్ఐ సత్యనారాయణ

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని 44వ జాతీయ రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మ ంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి సిఐ శ్రీధర్, చెన్నేకొత్తపల్లి ఎస్ఐ సత్యనారాయణ, చెన్నేకొత్త పల్లి గ్రామ పంచాయితీ సర్పంచు పూజారి ధనుశ్రీలు హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామగిరి సిఐ వి.శ్రీధర్ మాట్లాడుతూ.. మనదేశానికి భారత రాజ్యాంగం ఒక దిక్సూచిఅని భారత రాజ్యాంగాన్ని రచించడానికి చైర్మన్‌గా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పూజారి ధనుశ్రీ, అందరివాడు ఉత్సవ సొసైటీ తరపున రాచెర్ల రామకృష్ణ, దామాజిపల్లి హెచ్.గంగాధర్, జె.మురళీ, న్యామద్దెల డీలర్ నరసింహులు, ఎట్టి ఓబుళపతి, ఎన్.ఓబిలేసప్ప, గంగన్న కొడుకు ఓబిలేసపప , డీలర్ ఎర్ర ఓబుళపతి, సన్నప్ప రవి, ఎట్టి పెద్ద ఓబుళపతి, సుబ్బరాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజా్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరిలో వెలసిన శ్రీషిర్డిసాయి విద్యానికేతన్ పాఠశాలలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగిరి గ్రామ పురోహితులు పెద్దలు శ్రీమాడుగుల నరసింహశాస్త్రి మాట

03ATP26_03ATP26.qxd 26-11-2024 PM 11:27 Page 1

కంటి చూపే మార్గాన్ని చూపిస్తుంది

- డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు - ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన

పామిడి, నవంబర్ 26 ప్రభాతవార్త

మానవ జీవిత గమ్యానికి కంటి చూపే మార్గాన్ని చూపిస్తుందని ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు మంగళవారం పట్టణంలో వాసవి కళ్యాణ మండపంలో ఉచిత కంటి మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ.. కంటి చూపు బాగుండటం ద్వారానే ఎవరి పనులు వారే చేసుకోగలరని తెలిపారు. ప్రతి ఒక 2రూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సోయల్ మాట్లాడుతూ.. కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే అని అందువల్ల కళ్లను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం కంటి వైద్య నిపుణులు డాక్టర్ సోయల్ కంటి చూపు మందగించిన 150 మందిని పరీక్షించి అందులో 62 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవడానికి వచ్చిన ప్రజలతో వాసవి కళ్యాణ మండపంలో కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించినట్లైంది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్పర్సన్ డాక్టర్ మురళీ కృష్ణ, మెంబర్ షిప్ చైర్పర్సన్ డాక్టర్ శాంతిప్రియ, అధ్యక్షులు రఘువీర్, ఉపాధ్యక్షులు జయరామ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రోషన్ జమీర్, కోశాధికారి శ్లేష్టావలి, డైరెక్టర్ సుహాన్, గంగశేఖర్, సురేష్‌బాబు, శ్లేష్టావలి, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

కంటి చూపు మందగించిన వృద్ధుడిని పరీక్షిస్తున్న డాక్టర్ సోయల్

రాష్ట్రంలో అమలు కాని అంబేద్కర్ రాజ్యాంగం

- రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 26 ప్రభాతవార్త

దేశమంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుంటే రాష్ట్రంలో మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని వైసీపీ నేతలు విమర్శించారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజలందరికీ రక్షణ కల్పించడంతోపాటు ప్రాథమిక హక్కులను రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అందించారన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ నగర మేయర్ మహ్మద్ వసీం, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ మెంబర్ బిసి రమేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, మాజీ ఎంపిపి ఆలమరు శ్రీనివాసరెడ్డి, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ శివారెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, రహంతుల్లా, కమల్‌భూ షణ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెన్నోబిలేసు, యువ జన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్‌తోపాటు పలువు రు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నేతలు

దేశ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేయడంలో మన రాజ్యాంగం పాత్ర కీలకం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

దేశ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేయడంలో మన రాజ్యాంగం ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ పేర్కొన్నారు. 75 వసంతాల రాజ్యాంగాన్ని పురస్కరించుకుని కళాశాల రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భిన్న భాషలు సంస్కృతులకు నిలయమైన దేశ ప్రజలను ఒక తాటిపైకి తేవడంలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్ర అమ ఓఘమనీయమని చెప్పారు. 75 సంవత్సరాలుగా సామాన్యులకు రక్షణ గోడగా భారత రాజా ంయగం ఉంటోందన్నారు. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ సమానత్వం ర ఆజ్యాంగం నుంచి సంక్రమించినవేనని తెలియచెప్పారు. రాజ్యాంగం నిర్మించడంలో అంబేద్కర్ పోషించిన పాత్ర శ్లాగనీయమన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారులు బాలాజీ నాయక్, సుధాకర్, రామకృష్ణ, ఇతర అధ్యాపకులు సుగప్ప, పద్మవతి తదితరులు పాల్గొ న్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పద్మశ్రీ

ఏపీజీఈఏ సూర్యనారాయణపై కేసులు ఎత్తివేయడంపై హర్షం

ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు

ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణపై గత ప్రభుత్వం అక్రమంగా పెటిన కేసులను భారత రాజ్యాంగ దినోత్సవం రోజు కోర్టు ఎత్తివేయడంపై జిలా ్ల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ంగళవారం నగరంలోని ఏపీజీఈఏ జి ల్లా కార్యాలయం వద్ద నాయకులు బనసంచాలు కాల్చి, కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే భాతర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అక్కడే ఉన్న డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రామునాయక్ మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయంలో పవిత్ర రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, హక్కుల సాధనకై ఉద్యోగ, ఉపాధ్యాయ కోసం గళమెత్తిన ఏ ప్రభుత్వ పెద్దల, రాజ్యాంగేతర శక్తుల కంట్రోల్‌లో లేని, హక్కుల సాధనే ఊపిరిగా అధర్మంపైపోరాటమే మార్గంగా పయనించిన ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు పై అక్రమ కేసులు బనాయించి వేధించారన్నారు. కానీ పోరాడటం తప్ప, రాజకీయ నాయకులు కంట్రోల్లో ఉండడం, భజన చేయడం తెలియని నాయకుడిని ఇదే పవిత్ర రాజ్యాంగం కల్పించిన రక్షణతో సుప్రీం కోర్టు రక్షణ పొంది, అనేక కష్టనష్టాలు ఎదుర్కొని కూడా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కాలంలో మరెవరికీ సాధ్యం కానీ విధంగా చట్టానికి, ధర్మానికి లో బడి ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్య పరిచారన్నారు. గత ప్రభుత్వం తమ నాయకుడుపై అధర్మంగా పెట్టిన అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. కేసులు త్వరితగతిన విచారణ జరగానికి కృషి చేసిన ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలి యజేశారు. అలాగే ఏ హక్కుల కోసమైతే గత ప్రభుత్వంతో పోరాడి నామో, అదే హక్కుల కోసం పోరాటం కొనసాగించడానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నా మని ఆయన సందేశం ఇచ్చారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక ులు, పెన్షనన్లు కోల్పో యిన ఆత్మాభిమానం, ఆర్థిక ప్రయోజనాలు, ,వాక్స్వా తంత్రం, పోరాటపటిమ మరలా సాధిస్తామని తమ నాయకుడు తెలిపార న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

కేకు కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

నవంబర్ 26 ప్రభాతవార్త

.నియోజకవర్గ పరిధిలోని యల్లనూరు మండలం కూచివారిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌నాయుడు, వెంకటేష్ అనే వ్యక్తులు ఇటీవల పుట్లూరు మండలం నారాయణరెడ్డపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జిల్లా కేంద్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ప్రమాద సంఘటన వివరాలను తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ధైర్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ప్రమాద సంఘటన వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఓబుళదేవరచెరువు, నవంబర్ 26, ప్రభాతవార్త :

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఎడీవో రాబర్ట్ విల్సన్ ఎంపీపీ పర్వీన్ భాను, పలువురు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ పీఠికను ఆమోదించగా, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటని చెప్పారు. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం అన్నారు. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షణ అధికారి వెంకటరమణ, ఏపీఓ సుధాకర్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాన్సర్ నివారణ విభాగం ప్రారంభం

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాన్సర్ నివారణ విభాగాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు ఆ సుపత్రి సూపరిఇంటెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావులు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ క్యాన్సర్ నివారించడానికి, అవగాహన, మొదటిలోనే గుర్తించి తగిన సలహాలు, చికిత్స అందించడానికి అనుసంధానం చేసే వైద్య చికిత్సలు మొదలగు వాటిని ప్రజలకు విబులంగా తెలపడానికి, క్యాన్సర్ నివారణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సూపరిం టెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ అత్యంత ముఖ్యమని, క్యాన్సర్ వలన వచ్చే మరణాలను తగ్గించడంలో ఈ కేంద్రం సహాయ పడుతుందని తెలిపారు. సామా జిక వైద్యశాస్త్ర విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ తెలుగు మధు, రేడియో తెరపి ప్రధాన విభాగాధిపతి సురేష్, ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత ఎస్ పి ఎం వైద్యులు డాక్టర్ వాల్మీకి శ్రీని వాస్, డాక్టర్ నిహారిక, డాక్టర్ సుమన గోపీ చంద్, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణ విభాగం ప్రారంభిస్తున్న దృశ్యం

నియోజకవర్గ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ డాక్టర్ బిఆర్.అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠిక అనేది ఒక పవిత్రమైన గ్రంథం అని భారత దేశంలో మనం పుట్టామంటే ఎన్నో జన్మల పుణ్యఫలం, మన తల్లిదండ్రులు చేసిన పుణ్యంతో మనం జన్మించామన్నారు. భారత దేశంలో మనం ఎంతో స్వేచ్ఛతో ఆనందం గా ఉన్నామని, ఇతర దేశాలలో పర్యటించినప్పుడు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నల్లచెరువు, నవంబర్ 26 ప్రభాతవార్త:

మండలంలోని మంగళవారం గ్రంథాలయం నందు జిల్లా కార్యదర్శి పి.రమ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డును పరిశీలించి పన్నులు వసూలకు కృషి చేయాలని కోరారు. అదే విధంగా లైబ్రరీ అధికారి ప్రసాద్‌నాయక్ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రతిజ్ఞచేసి నివాళులర్పించారు. అనంతరం యుపిస్కూల్ విద్యార్థులు లైబ్రరీ నందు పుస్తకాలు చదివించి, రాజ్యాంగ కర్త గురించి వివరించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాజ్యాంగాన్ని విధీగా చదవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు బాస్కర్ నాయక్, విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న స్కూల్ విద్యార్థులు

రికార్డును పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ

గ్రంథాలయ కార్యాలయం తనిఖీ చేసిన గ్రంథాలయ జిల్లా కార్యదర్శి పి.రమ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

నవంబర్ 26 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్యమంత్రి సహాయ నిధికింద విడుదలైన చెక్కులను నియోజకవరం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.5,07,248 చెక్కులను మంజూరు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

ఆత్మకూరు నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ వేడుకలును ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ లక్ష్మినరసింహ,త హశీల్దార్ లక్ష్మినాయక్ ,ఎంపిపి హేమలత మాట్లాడుతూ మన రాజ్యాంగం అమోదం పొంది 75సం, అయినందున ఈ రోజు రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు.భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ప్రపంచములోనే అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగం తయారు చేసినారని పేర్కొన్నారు.మన రాజ్యాంగం న్యాయం ,స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని అందిస్తున్నట్లు వివరించారు.కస్తూరిభా స్కూల్ విద్యార్థులు నాటకము,నృత్యాలు,యోగా ప్రదర్శన చేశారు.ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపిపి విజయకుమార్,డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ,ఎ,ఓ నాగకృష్ణయ్య,ఎ శీనివాసులు,శశాంక్‌బాబు,లిమా,రోజా తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న అభికారులు

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నంబులపూలకుంట, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ 75వ దినోత్సవం సంవిధాన దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.అంజప్ప అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం సమావేశం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబేద్కర్,డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఈఓఆర్డి, ఉపాధిహామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి

- కూడేరు ఎంపిడిఓ కుళ్లాయిస్వామి

కూడేరు,

నవంబర్ 26 ప్రభాతవార్త

కూడేరు మండలం చోళసముద్రం గ్రామపంచాయితీ లోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంపిడిఓ కుళ్లాయిస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే చాలా పెద్దది అని, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగంను రచించారని తెలిపారు. రాజ్యాంగ పరిషత్‌లో తెలుగు వాళ్లు ప్రదాన పాత్ర పోషించారని, మన రాజ్యాంగంలో మనకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను పిల్లలకు తెలియజేశారు. మన రాజ్యాంగం స్వాతంత్ర్యపు హక్కు, స్వేచ్ఛ, సమానత్వం హక్కులను తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పుల్లా స్వామి, ఏపిఓ తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు సుగుణ, రవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజ్యాంగం ద్వారా పౌరులందరికి సమానహక్కులు

ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం,

నవం బర్ 26 ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే పౌరులందరికి సమాన హక్కులని ఎంపీపీదాసరి సునీత అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సిద్దరాంపురం గ్రామంలో భారతరాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అమృత్ సరోవర్ దగ్గర 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎంపీపీ దాసరి సునీత ఆవిష్కరించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన భారత రాజ్యంగం అతిపెద్ద ర్యాంగం అని ఈ రాజ్యాంగం భారతదేశంలో పౌరులందరికి సమ న్యాయం,సమానత్వం,సమానహక్కులను కల్పించడం జరిగిందన్నారు. భిన్న త్వంలో ఏకత్వానికి రాజ్యాంగం ఒక ప్రత్యేకత అన్నారు.ఈ కార్యక్ర మంలో డ్వామా సూపరిండెంట్ శైలజ,ఎంపీడిఓ సాల్మన్,నాయకులు బుల్లే నారాయ ణస్వామి,ఉపాధిహామి సిబ్బంది,ఏపీఓ పోలేరయ్య,ఈసీ శివరా మకృష్ణ, సాంకేతిక సహాయకులు,సచివాలయం సిబ్బంది.తదితిరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సునీత

క్లస్టర్‌ఏరియా కోఆర్డినేటర్ కె.రవీంద్రకు ఘన స్వాగతం

తనకల్లు,

నవంబర్ 26 ప్రభాతవార్త:

మండంలోని చౌడేశ్వరి మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో మంగలవారం కొత్తగా ఒడిసి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ బాధ్యతలు చేపట్టిన కె.రవీంద్రకు కార్యాలయం సిబ్బంది ఆయిన ఏపీఎం జయంతి ఆధ్వ ర్యంలో అపూర్వ స్వాగతం ఏర్పాటు చేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య సమావేశంలో ఏసీ రవీంద్ర మాట్లాడుతూ మండలంలో అన్ని మహిళా సంఘాలకు ఆర్థిక తోడ్పాటు చేసి, వారి జీవనోపాదులు పెంచి డ్వాక్రా సంఘాల గ్రేడింగ్ శాతం పెంచే విధంగా అంతేకాకుండా అట్టడుగున ఉన్న సంఘాలను బలోపేతం చేయడానికి డ్వాక్రా సంఘాలకు మరింత మెలు జరిగేలా, ఈ దిశగానే ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా విధులు నిర్వహించి వారి కుటు ంబాలకు తోడ్పాటు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ప్రవీణ్, నాగార్జున, భాస్కర్, జహారబీ, విఓఏలు అక్కీనారాయణ, రామకృష్ణ రామచంద్ర, భాగ్యమ్మ విఓ లీడర్స్ పాల్గొన్నారు.

కె.రవీంద్రకు స్వాగతం పలుకుతున్న వెలుగు సిబ్బంది

రుద్రంపేట పంచాయితీలోని కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తాం.

అనంతపురం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని టిడిపి భక్తవత్సలా బనాయి డు,పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు ఏర్పాటుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్ సహాయ సహకరాలతో రూ.6లక్షల నిధుల సిసి రోడ్డు పనులను వారు స్థానిక టిడిపి నాయకులు,సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్‌తో కలసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో ప్రజల ఇబ్బందులను ఏమ్మెల్యే దృష్టికితీసుకపోవడంతో ఆయన వెంటనే స్పందించి రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి,టిడిపి నాయకులను ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రూ.6లక్షలతో రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్బన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్ సిఎం చంద్రబాబు నాయుడుతోను,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తోను,అధికారులతో మాట్లాడి కోట్ల రూపాయాలు నిధులు తీసుకవచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందన్నారు.

రెడ్ పేపర్ ఏరియాలో సిసి రోడ్డు ఏర్పాటుకు పనులు చేపడుతున్న దృశ్యం.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఆధార్ సెంటర్ ఏర్పాటు

శింగనమల, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరు గ్రామ సమీపంలో ఉన్న హైదరాబాద్‌పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు స్కూల్ జీఎం రామసుబ్బారెడ్డి, సిఇఓ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్, డిఇఓ, ఎంఈఓ ఆధ్వర్యంలో పాఠశాలలో ఆపార్‌కి సంబంధించి ఆధార్‌అప్

04ATP26_04ATP26.qxd 26-11-2024 PM 11:31 Page 1

మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగ నిలపడమే నా లక్ష్యం..!

- అర్హుడైతే నా పై పోటీ చేసి ఓడిపోయిన వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పకు ఇళ్ళు ఇద్దాం,

- ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త,

సబ్ హెడ్డింగ్:రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ళు మంజురు చేయాల్సిందే, మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి తెదేపా నాయకులు, కార్యకర్తలు అధికారులతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు .మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , జిల్లా పార్టీ అ ధ్యక్షులు అంజనప్ప,తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి సమావేశం నిర్వచించారు. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు .మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామీలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు . మంగళ వారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో అధికారులు , కార్యకర్తలు ,నాయకుల సమావే శంలో ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామీలు మాట్లా డుతూ :నియోజక వర్గంలో 15వేల ఇళ్లను మంజూరు చేసి ఇల్లు లేదని వినతిపత్రాలు రాకుండా చూడటమే ధ్యేయంగా అధికారులు, నాయకులు పనిచేయాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసి గ్రామాల్లో రాజకీయ పార్టీలకు అతీత ంగా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేసేలా చూస్తామ న్నారు.ప్రతీ ఇం టికీ వెళ్ళి సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులను గుర్తిం చాలన్నారు. మడకశిరకు ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు వచ్చినప్పుడు 10వేల ఇళ్లు కావాలని ఎమ్మెల్యే అభ్య ర్తిం చగా సానుకూలంగా స్పంది చి అర్హులైన వారికి ఇళ్ళు ఖచ్చితంగా ఇవ్వాలని సంబధిత అధికారులకి సూచించడం జరిగిం దన్నారు . అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచే ద్దాం. మడకశిర నుంచీ కర్ణాటక ప్రాంతంకు వలస లు వెళ్లిన యువతి ,యువకులకు ప్రతి ఒక్కరికీ స్తానికంగానే ఉపాధి కల్పి ంచడమే నా లక్ష్యంగా పెట్టుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్ర మం లో సత్య సా యిదుల మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు నరసింప రాజు , వైస్ చైర్మన్ వెంకటలక్ష్మమ్మ . ఉమాశంకర్.మేఘన రమేష్ .బలరాం . శ్రీనివాసులు . హనుమంతు . సీనప్ప.మండల కన్వీనర్ లక్ష్మీ నా రాయణ . సర్పంచ్ నాగరాజు . తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు . ఐదు మండలాల నాయకులు .కార్యకర్తలు .హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది

- రాజ్యాంగ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త

ఐదేళ్ల అరాచక వైసీపీ పాలన తర్వాత రాష్ట్రంలో ఇప్పుడే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జడ్పి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఒక దిక్సూచి లాంటిదన్నారు. ఎన్నో దేశాల్లో స్వతంత్ర్యం ఉన్నప్ప టికీ మన దేశంలో ఉన్నంత స్వాతంత్ర్యం, స్వేచ్ఛ మరెక్కడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గయ్యచౌదరి, రాయల్ మురళీ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహా, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారాం, ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, నాని, వన్నూ రప్ప, హరి, మణికంఠబాబు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎద్దుల రాజేష్, తాటి మధు, కృష్ణం రఘు, సిరిసాల రాంబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాజ్యాంగ ఫలాలను అందరికీ చేరువ చేద్దాం - అహుడా చైర్మన్ టి సి వరుణ్

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 26 ప్రభాకర్రాజ్యాంగాన్ని గౌరవించి వాటి ఫలాలను అందరికీ అందిద్దాం అని అహుడా చైర్మన్ టి సి వరుణ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. మంగళ వారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని అహుడా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అహుడా కార్యాలయ సిబ్బందితో చైర్మన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అహుడా కార్యాలయ అధికారులు సిబ్బంది పనిచేయాలని సూచి. జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలు ప్రతిబిం బించేలా అహుడా సంస్థను అందరు సమన్వయంతో అభివృద్ధి పథాన నడిపిద్దామని పేర్కొన్నారు. అనంతరం అహుడా లో ఉన్న సమస్యలను లోటుపాట్లను చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమ లో అహుడా సెక్రటరీ గౌరీ శంకర్ రావు, ప్లాన్లింగ్ అధికారి ఇసాక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, సర్వేయర్ శరత్ బాబు డిఈ లు సరస్వతి ,రేవంత్ రెడ్డి, జెపిఓ హరీష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అహుడా చైర్మన్ టి.సి.వరుణ్

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి. ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, నవంబర్ 26 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 30వ తేదీ(శనివారం)న నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని ఈ పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాల్గోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారిగా రాయదుర్గం నియోజకవర్గంకు వస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోపే త్యంత మారుమూల వెనుకబడిన ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గంకు ముఖ్యమంత్రి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా ఆయన భావించారు.

2014-19మధ్య కాలంలో కుప్పం నియోజకవర్గాని కంటే ఎక్కువ నిధులు రాయదుర్గం నియోజకవర్గంకు ఇచ్చి అన్ని రకాలుగా ఈ నియోజకవర్గాన్ని ఆదుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ కనబరిచారన్నారు. ఈ ప్రాంతం పట్ల, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, అంకితబావానికి, ఆ ఐదేళ్ల కాలంలో చంద్రబాబునాయుడు మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని పూర్తి అయిపోయినాయని, కానీ కొన్ని ఆగిపోయ్యాయని, వాటిని పూర్తి చేసుకోవడం మనకు ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. ఆగిపో యిన అభివృద్ధి కార్యక్రమాలు తిరిగి ప్రారంభం కావాలని, మరిన్ని కొత్త కార్యక్రమాలు రాయదుర్గం నియోజకవర్గంకు రావాలని, ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఈ ప్రాంత ప్రజలకు కలగాల్సిన మేలు అన్నారు. దీని పై ముఖ్య మంత్రి తో మాట్లాడి ఆయనతో వరాలు ఇప్పించుకొని రాయదు ర్గం సమాగ్రాభివృద్ధికి, ఈ ప్రాంత సర్వతోము ఖాభి వృద్ధికి ప్రజల జీవన ప్రమాణాల ఎదుగుదలకి, ఉపాధి అవకాశాల ను పెంచడానికి, ప్రధానంగా మేము గతంలో రాయదుర్గం నియోజకవర్గంకు లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించినప్పుడే మాకు సంతృప్తి అని, దానిని నెరవేర్చడానికి ముఖ్యమంత్రి పర్యటనను పూర్తిస్థాయిలో ద్వినియోగం చేసుకుంటానని ఆయన మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, గోనబావి రమేష్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

హెచ్ఎల్‌సి నీటి ప్రవాహంపై నిరంతరం నిఘా ఉంచండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 26 ప్రభాతవార్త

.హెచ్ఎల్‌సి నీరు సక్రమంగా ప్రవహించేందుకు అనునిత్యం అధికారులు నిఘా ఉంచాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె హెచ్ఎల్‌సి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎల్‌సి నీరు ప్రవాహంపై రైతులు లక్ష్యర్లమీద ఆధారపడ్డారని, అలాకాకుండా ఏఈ, డీఈలు కూడా కెనాల్ నీరు పారుదల విషయంలో రైతులకు అండగాఉండాలని సూచించారు. త్వరలోనే కెనాల్ నీరు పారుదల విషయంలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. కెనాల్ నుంచి సుబ్బరాయ సాగర్‌కు నీరు సరిగా రావడం లేదని ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. బుక్కరాయ సముద్రంలోని నారాయణప్పకుంటకు నీరు వదలాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నేడు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రాక

అనంతపురం న్యూటౌన్,

నవంబర్ 26 ప్రభాతవార్త

ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కోన శశిధర్ బుధవారం జిల్లాకు వస్తున్నట్లు డిఈఓ ఎం.ప్రసాద్ బాబు తెలిపారు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఉమ్మడి జిల్లాలో రెండు రోజులు పర్యటిస్తారని, అయితే ఎటు నుంచి వస్తారో, ఏ స్కూల్‌కి వెళ్తారో తెలియదన్నారు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ రెండు రోజుల్లో పర్యటి స్తారన్నారు. అందువల్ల అన్ని మండలాల ఎంఈఓలు మండలానికి సంబంధించిన విద్య సమాచారాన్ని అందుబాటులో పెట్టుకోవాలని జిల్లా క లెక్టర్ విసి ద్వారా ఆదేశాలు జారీ చేశారన్నారు.

ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కోన శశిధర్

ప్రపంచానికి ఆదర్శంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం

- నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచానికి ఆదర్శంగా భారత రాజ్యాంగం నిలుస్తోందని నగర మేయర్ మహమ్మద్‌వసీం కొనియాడారు. 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ్‌భాస్కర్‌రెడ్డి, కమీషనర్ నాగరాజులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ 1949లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 1950 జనవరి 26న అమలులోకి తీసుకొచ్చారన్నారు. ఈ ప్రక్రియ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు పట్టిందని డ్రాఫ్ట్ కమిటీలో అనంతపురం జిల్లాకు చెందిన కల్లూరు సుబ్బారావు, నీలం సంజీవరెడ్డిలు వుండడం జిల్లా వాసులుగా మనమంతా గర్వించతగ్గ విషయమన్నారు. ఇదే రోజు లా డే కూడా జరుపుకు ంటారన్నారు. నేడు దేశంలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఓటు హక్కు లాంటి హక్కులు అందరికి లభిస్తున్నాయంటే అది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మాత్రమే సాధ్యమతుం దన్నారు. భవిష్య త్తు తరాలకు రాజ్యాంగ విలువ తెలియచేద్దా మని ఆయన సూచించారు. ఈ కార్యక్రమ ం లో కార్పోరే టర్లు సైపుల్లాబేగ్, కమల్‌భూషణ్, రహంతుల్లా, అనిల్‌కుమార్‌రెడ్డి, అభూసాలేహా, చంద్రమోహన్‌రెడ్డి, లాలూ, శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, డిప్యూటి కమీషనర్ వెంకటేశ్వర్లు, అదనపు కమీషనర్ రామలింగేశ్వర్, ఇఇ రాధాకృష్ణ, డిఇలు నరసింహులు, సత్యనారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, అధికారులు

విద్యార్థులను వేధిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- వైఎస్ఆర్ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేష్‌కుమార్

అనంతపురం కల్చరల్, నవంబర్ 26 ప్రభాతవార్త

ఫీజు రీఎంబర్స్‌మెంట్ పేరుతో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధి స్తున్న కళాశాల యాజమా న్యాలపై చర్యలు తీసుకో వాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేస్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జిల్లాలోని డిగ్రీ, ఇంటర్ చదువుతున్న వేల మంది విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్‌మెంట్ పేరుతో కళాశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలో చెలగాటమాడుతోందన్నారు. ఫీజు రీయెంబర్స్‌మెంట్ బకాయిలు ఈ కూటమి ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్‌యూ నగర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్, అరుణ్‌కుమార్, అమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

: ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే జె.సి ప్రత్యేక దృష్టి

- ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తా - మన ఆసుపత్రి కోసం ఆరోగ్యశాఖ మంత్రితో చర్చిస్తా - ఆసుపత్రిలో తిష్ట వేసిన సమస్యలపై సిబ్బందితో ఆరా - పెండింగ్ ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయండి - కాంట్రాక్టర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం సాయంత్రం జె.సి అశ్మిత్‌రెడ్డి తాడిపత్రి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఆసుపత్రి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచిం చారు. ఆసుపత్రిలో వున్న సమస్యలపై సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రిలో పరికరాలు, ల్యాబ్, నీరు, విద్యుత్, డ్రైనేజి సమస్యలు వున్నాయని ఎమ్మెల్యే దృష్టికి వైద్యులు, సిబ్బంది తీసుకెళ్లారు.

వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అవసరమైతే రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో చర్చిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

డాక్టర్ హేమలతకు జాతీయ స్థాయి అవార్డు

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ కుమార్ నాయక్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అవార్డుకు హేమలత ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 27న హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ ఉత్సవ్2024 వేదికపై ఆమె ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వి.అశోకన్ చేతుల మీదుగా అవార్డు ఆమె అందుకోను న్నారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస ్పత్రిలో పని చేస్తున్న డాక్టర్ హేమలత.జి. విధి నిర్వహణలో నీతి, నిజాయతీ, నిబద్ధతతో వ్యవహరిస్తారు. ఆస్పత్రి అభివృద్ధితో పాటు రోగులు, వారి సహాయకుల కోణంలో ఆలోచిస్తూ మెరుగైన సేవలు అందించినందుకుగాను ఈ అవార్డుకి ఎంపిక చేసినట్లు తెలిసింది. ప్రభుత్వా స్పత్రికి వచ్చే వారు పేద, మధ్య తరగతి వర్గాల వారే కావడంతో వారికి ఆస్పత్రిలో సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి సాదకబాధకాలను మానవీయ కోణంలో ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.ఐఎంఏలోనూ ఇప్పటికే వివిధ హోదాల్లో అందించిన సేవలను గుర్తించిన ఐఎంఏ పెద్దలు జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేయడంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యకం చేస్తున్నారు.

జాతీయ స్థాయి అవార్డు గ్రహీత హేమలత

పోరాటాలతోనే హక్కులు సాధంచుకుందాం ఆవిర్భావ దినోత్సవంలో విహెచ్‌పి నేత పెద్దన్న

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ నేత పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో విహెచ్‌పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షులు జానకి రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పాల్గొని మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 26, 2007లో కృష్ణ మ ఆదిగ ఆధ్వర్యంలో విహెచ్‌పిఎస్ స్థాపించి ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు నెలలపాటు వికలాంగుల కోసం ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి వికలాంగుల్లో ఆత్మస్థైర్యం నింపామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ సామ్రాట్ కెబి డాక్టర్ మధు, ఎంఎస్సి జిల్లా కన్వీనర్ బండారు కదిరప్ప, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజినేయులు, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు, కళామండలి అధ్యక్షులు పుల్లన్న, విహెచ్‌పిఎస్ విద్యార్థి నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి రంగనాథ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ, ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్‌పిఎస్ మహిళలు పద్మ, హుస్సేన్ బివిహెచ్‌ఎస్ నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష సీకెడి ఎగుమతులు సాధించిన కియా ఇండియా

అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా జూన్ 2020లో తన అనంతపురం తయారీ కేంద్రం నుంచి షిప్‌మెంట్‌ను ప్రారంభించినప్పటి నుంచి 100000 యూనిట్ల సికెడి వాహనాలను ఎగుమతి చేసే మైలురాయిని అధిగమించినట్లు ప్రకటించింది. భారతదేశాన్ని ఒక కీలక ఎగుమతి కేంద్రంగా స్తాపించడానికి కంపెనీ చేస్తున్న ప్రయత్నాలను ఈ విజయం నొక్కి చెబుతుందని కియా మోటార్స్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు చో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కంపెనీ సీకెడీ ఎగుమతుల్లో 50 శాతం వాటాను క లిగి ఉన్న కియా కార్పోరేషన్‌కు కీలక ఎ గుమతి కేంద్రాలలో ఒకటిగా ఇదికియా ఇండియాను మరింత హైలెట్‌చేస్తుందన్నారు. కియా ఇండియా 2024లో ఉజ్బెకిస్తాన్, ఈక్వెడార్, వియాత్నం మార్కెట్లలో 38,000 సికెడి యూనిట్లను ఎగుమతి చేయాలని భావిస్తోందన్నారు. సెల్టోస్, సోనెట్, కారెన్‌లను కలిగి ఉన్న కియా ఇండియా లైనప్‌మార్కెట్ సామర్థ్యం, పోటీ ధరలకు ఈ విజయం నిదర్శనం అని చెప్పారు. కియా కార్పోరేషన్‌కు భారతదేశం ఒక కీలకమైన మార్కెట్ అని, ఇది బలమైన సేల్స్ డ్రైవర్‌గా మాత్రమే కాకుండా అభివృద్ధి చెందుతున్న ఎగుమతి కేంద్రంగా కూడా పని చేస్తుందన్నారు. ఈమైలురాయి ప్రపంచ వినియోగదారులకు తయారీ, ఆవిష్కరణ, విలువను అందించడంలో కియా ఇండియా నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. సెల్టోస్, సోనెట్, కారెన్స్ వంటి మోడల్‌లు అంతం ర్జాతీయ మార్కెట్‌లలో పటిష్టమైన పనితీరును కనబరుస్తున్నాయని చెప్పారు.

కియా మోటార్స్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు చోతో కంపెనీ వర్కర్లు

విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

- సచివాలయం ఉద్యోగులకు జె.సి హెచ్చరిక

తాడిపత్రిటౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సచివాలయం ఉద్యోగులకు తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ంలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ చాంబర్‌లో పట్టణ సచివాలయాల అడ్మిన్ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన తెలియచేశారు. అలాగే పట్టణంలోని పలు అభివృద్ధి పనులపై ఆయన ఉద్యోగులతో చర్చించారు.

సచివాలయం ఉద్యోగులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

.ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, నవంబర్ 26 ప్రభాతవార్త

.ప్రపంచానికే భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ..ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమైందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం దిక్సూచిగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను కాపాడుకుంటూనే తోటి వారి హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సిఇఓ వెంకట సుబ్బయ్య తోపాటు కార్యాలయ ఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

పుట్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త

పుట్లూరు మండల